క్లుప్తంగా

బొద్దేడకు అభినందనలు



వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌ను సత్కరిస్తున్న వైస్ ఎంపీపీ దేవీ దంపతులు

మునగపాక : వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొద్దేడ ప్రసాద్‌ను మునగపాక మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు చిందాడ దేవి దంపతులు, పార్టీ నాయకులు సోమవారం ఘనంగా సత్కరించారు. రాంబిల్లి మండల పార్టీ నేతలు, చోడవరం నియోజకవర్గం విజయరామరాజు పేటకు చెందిన పలువురు నేతలు ప్రసాద్‌ను కలిసి దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వై వైఎస్సార్‌సీపీ విజయం కోసం పార్టీ శ్రేణులంతా సమష్టిగా పాటుపడాలని పిలుపునిచ్చారు.

ఈ క్రాప్ నమోదు చేసుకోండి

నక్కపల్లి : రైతులంతా ఈ క్రాప్ నమోదు చేయించుకుని ప్రభుత్వ పథకాలు పొందాలని తహసీల్దార్ అంబేద్కర్, వ్యవసాయాధికారి ఉమా ప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన నక్కపల్లి వ్యవసాయశాఖ కార్యాలయంలో ఈక్రాప్‌పై సచివాలయ సిబ్బంది, ఆర్‌బీకే సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ క్రాప్, ఈకేవైసీ చేయించుకున్నవారికే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయనే విషయాన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ పంట నమోదు తప్పనిసరి అన్నారు. రైతులకు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, రుణాలు, రైతు భరోసా అందాలన్నా, పండించిన పంట ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నా ఈక్రాప్ నమోదు, ఈకేవైసి తప్పనిసరి అని అన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



లైనుకొత్తూరు స్త్రీశక్తి భవనంలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ బోదెపు గోవింద్

యలమంచిలి : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్ అన్నారు. సోమవారం యలమంచిలి మండలం లైనుకొత్తూరు గ్రామంలో స్త్రీశక్తి భవనం వద్ద ఆయన మొక్కలను నాటారు. ప్రభుత్వం గ్రామైక్య సంఘాలకు రాయితీపై అందిస్తున్న కొబ్బరి మొక్కలను ఆయన డ్వాక్రా మహిళలకు అందజేశారు. గ్రామ పరిసరాల్లో ఖాళీ స్థలాల్లో మొక్కలు పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మొక్కలు అందిస్తుందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రతకు తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొద్దపు దొర, లైనుకొత్తూరు సర్పంచ్ త్రినాథ్, ఏపీఎం రాణి పాల్గొన్నారు.

జగనన్న సురక్షకు విశేష స్పందన

రాంబిల్లి : జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. వాడ నర్సాపురం, కొత్తపట్నం సచివాలయాల పరిధిలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు పలు రకాల ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న జగనన్నకే దక్కుతుందన్నారు. తమ ప్రభుత్వంలో పథకాల కోసం ఎటువంటి లంచాలు ఇవ్వనవసరం లేదన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఉచితంగా సచివాలయాల వద్దే ధ్రువపత్రాలు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథం, సుకుమారవర్మ, ఎంపీపీ శిరీష శ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్, మండల సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ పాల్గొన్నారు.



విద్యతోనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు

- ఎంపీ డాక్టర్ సత్యవతి
- గణపర్తి హైస్కూల్లో డైనింగ్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన



గణపర్తి హైస్కూల్‌లో డైనింగ్ హాలు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతి

మునగపాక : విద్యతోనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని అనకాపల్లి ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి అన్నారు. గణపర్తి జెడ్పీ హైస్కూల్లో ఎన్టీపీసీ సౌజన్యంతో రూ.32 లక్షల వ్యయంతో నిర్మించనున్న డైనింగ్ హాలుకు ఆమె సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన దత్తత గ్రామమైన గణపర్తిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రహదారుల అభివృద్ధి జరుగుతుందన్నారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొద్దేడ ప్రసాద్ మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధికి నేడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో జరుగుతున్న అభివృద్ధికి తేడాను గుర్తించి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలన్నారు. ఎన్టీపీసీ జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హా మాట్లాడుతూ ఎన్టీపీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ చదరం నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, ఎన్టీపీసీ ఏజీఎం రూప, డాక్టర్ విష్ణుమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు హరేరామ, చూచుకొండ సర్పంచ్ సూరప్పారావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కనకలక్ష్మి అప్పారావుపాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

గణపర్తి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎంపీ సత్యవతి సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు.

వలంటీర్లపై దుష్ప్రచారం మానుకోవాలి

- యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు
- పోతిరెడ్డిపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమం



అర్జీదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

యలమంచిలి : వలంటీర్లు ప్రజల మంచి చెడులు తెలుసుకుని వారికి సేవ చేయాలనే తపన తప్ప మరో ఉద్దేశ్యం వారిలో లేదని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు) అన్నారు. పోతిరెడ్డిపాలెం గ్రామంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో 1814 మంది దరఖాస్తు చేసుకోగా వారికి డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ, ఎంపీపీ బోదెపు గోవింద్‌తో కలసి వివిధ ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థ పటిష్టంగా ఉండడంతో ప్రభుత్వానికి మంచి పేరు తెస్తుండడంతో భరించలేక వారిపై సినీనటుడు పవన్‌కల్యాణ్, చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. రాజకీయాల్లో మానవతా విలువలు ఉండాలని, పదవుల కోసం మహిళలపై కించపరిచే వ్యాఖ్యలు చేయడం పవన్, చంద్రబాబు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. వలంటీర్లు ప్రజల్లో మమేకమై కరోనా వంటి విపత్కర సమయంలో విశేషంగా సేవలందించారని, అలాంటి వారిపై దిగజారుడు వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు సహించరని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ వైఎస్సార్‌సీపీకి అధికారం కట్టబెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం ప్రభుత్వం స్త్రీ శక్తి వెలుగు అధికారుల ద్వారా డ్వాక్రా మహిళలకు ఉచితంగా ఇస్తున్న కొబ్బరి మొక్కలను ఆయన మహిళలకు అందజేశారు. మండల ప్రత్యేకాధికారి అనకాపల్లి డీఎఫ్‌వో లక్ష్మణరావు, తహసీల్దార్ రాణీ అమ్మాజీ, ఎంపీడీవో అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ శేషు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, మాజీ జెడ్పీటీసీ యర్రయ్యదొర, మండల ఏవో ప్రసాదరావు, ఏపీఎం రాణి పాల్గొన్నారు.

అసైన్డ్ భూములపై పూర్తి హక్కు కల్పిస్తున్న ఘనత జగనన్నదే

ఎమ్మెల్యే బాబూరావు



నక్కపల్లిలో మొక్కలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి : గత ప్రభుత్వాలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇచ్చిన అసైన్డ్ భూములపై పూర్తి హక్కు కల్పించి క్రయ విక్రయాలకు ఎటువంటి అడ్డంకులు లేకుండా చర్యలు చేపడుతున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిదేనని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. సోమవారం మండలంలో నక్కపల్లి, దోసలపాడు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ధ్రువపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో పేదలకు పంపిణీ చేసిన భూములపై పూర్తి స్థాయి హక్కు కల్పించాలని జగనన్న ప్రభుత్వం కేబినెట్‌లో నిర్ణయం తీసుకుందన్నారు. ఇప్పటి వరకు సదరు భూములను సాగు చేసుకునే హక్కు మాత్రమే కల్పించడం జరిగిందన్నారు. ఇక నుంచి రైతులు ఈ భూముల్లో క్రయవిక్రయాలు యథావిధిగా జరుపుకొనేలా చట్ట సవరణ చేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. మహానేత వైఎస్సార్ హయాంలో నియోజకవర్గంలో వేల ఎకరాలు పేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఒక్క ఎకరా భూమి కూడా పేదలకు పంపిణీ చేయలేదన్నారు. తాజాగా జగనన్న ప్రభుత్వ రాష్ట్ర వ్యాప్తంగా 54 వేల ఎకరాలు భూ పంపిణీ చేయాలని నిర్ణయించిందన్నారు. జగనన్న ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉంటుందని అన్నారు.

నక్కపల్లి పంచాయతీ పరిధిలో ఇళ్ల స్థలాలు లేనివారు చాలా మంది ఉన్నారని, బోదిగల్లం రోడ్డులో వివాదాస్పదం కాని ప్రభుత్వ భూమి ఉందని అక్కడ పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తే ఇళ్లు నిర్మించుకుంటారని ఏపీ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ వీసం రామకృష్ణ కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే బాబూరావు తక్షణమే ఈ స్థలాన్ని సర్వే చేసి లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వడానికి అవసరమైన ప్రతిపాదనలు తీసుకోవాలని తహసీల్దార్ అంబేద్కర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీలు వెలగాఈశ్వరరావు, వీసం నానాజీ, డీసీఎంఎస్ మాజీ ఉపాధ్యక్షుడు మణిరాజు, సర్పంచ్ రత్నకుమారి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ యలమంచిలి తాతబాబు, ఎంపీటీసీలు లొడగల చంద్రరావు, పక్కుర్తి రమణ, ఎంపీడీవో సీతారామరాజు, ఈవోపీఆర్‌డీ వెంకటనారాయణ, డీటీ నీరజ, పార్టీ సీనియర్ నాయకులు శీరం నర్సింహమూర్తి గండేపల్లి ప్రకాష్, ఎస్.గోవిందు, అల్లాడ కొండ, వీసం రాజు, బంగార్రాజు, ఎంఈవో కె.నరేష్, ఏఈలు రాజు, భూషణం, కృష్ణ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోకపోతే పెనుముప్పు

పర్యావరణాన్ని కాపాడుకోకపోతే రానున్న రోజుల్లో పెను ముప్పు తప్పదని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. ఆయన నక్కపల్లిలో సోమవారం డ్వాక్రా సంఘాల మహిళలకు మొక్కలు పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పదిలక్షల మొక్కలు నాటాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతి డ్వాక్రా మహిళలకు మొక్కలను అందజేస్తోందన్నారు. ఇళ్ల వద్ద పండ్ల మొక్కలను పెంచడం ద్వారా కొద్ది పాటి ఆదాయాన్ని సమకూర్చుకోవడమే కాకుండా పర్యావరణాన్ని కాపాడడంతో తమ వంతు పాత్ర పోషించినట్టవుతుందన్నారు.

ఒక్క రోజులోనే సమస్యల పరిష్కారం



సుంకపూరులో ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బాబూరావు



బోడపాలెంలో సర్టిఫికెట్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు

కోటవురట్ల : అసైన్డ్ భూములకు శాశ్వత భూహక్కు కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. బోడపాలెం, సుంకపూరు గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమం సోమవారం నిర్వహించారు. సుంకపూరులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేసి అందజేసి మాట్లాడారు. గతంలో ఏ సర్టిఫికెట్ కావాలన్నా అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరగాల్సి వచ్చేదన్నారు. ఇపుడు వలంటీర్లే మీ ఇంటికి వచ్చి అడిగి మరీ ఒక్కరోజులో అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలు అందుతుండగా విద్యార్థులు, రైతులకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఈ సంక్షేమ పథకాలు మరింతగా కొనసాగాలంటే మళ్లీ సీఎంగా జగనన్నను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి సీతారామరాజు, సర్పంచ్ చిటికెల కాశీ లక్ష్మి, ఉప సర్పంచ్ సన్యాసినాయుడు, ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, డీటీ సోమశేఖర్, వైఎస్సార్‌సీపీ నాయకులు రమణమూర్తి, బాపన్నాయుడు పాల్గొన్నారు. బోడపాలెంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు పాల్గొని ధ్రువపత్రాలు అందించారు. సర్పంచులు ఎరుకునాయుడు, వరహాలబాబు, తహసీల్దారు జానకమ్మ పాల్గొన్నారు.

వలంటీర్లకు అభినందన సత్కారం



సత్కారం పొందిన వలంటీర్లతో కార్పొరేటర్ నీలిమ

అనకాపల్లిటౌన్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తంచునుగా ప్రజలకు అందించేందుకే వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టారని 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ అన్నారు. 80వ వార్డు గవరపాలెం శాంతినగర్ 21వ సచివాలయంలో సోమవారం ఉత్తమ సేవలందించిన వలంటీర్లకు ఉగాది పురస్కారాలందించారు. జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత కలిగిన పేదవాళ్లందరికీ సంక్షేమ పథకాలను వలంటీర్లు సేవాభావంతో అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో గృహసారథులు పీలా రాజేష్, విల్లూరి నారాయణ, మళ్ల ప్రకాష్, రాజమండ్రి అప్పలస్వామి, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎండీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

అనకాపల్లి రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం(ఎండీఎం) కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు జి.వరలక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం జరిగిన ఎండీఎం కార్మికుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం పెద్ద మనసుతో పరిష్కరించాలన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 31న కలెక్టర్ కార్యాలయం వద్ద తలపెట్టిన ధర్నాకు హాజరై, విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఎండీఎం కార్మికులపై పని భారం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు కె.ప్రసన్న, అమ్మాజీ, ఉమ, శ్రీదేవి, లక్ష్మి, షేక్ బీబీ, సత్యవేణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఓటరు జాబితా సవరణలు

అనకాపల్లిటౌన్: ఓటర్ల జాబితాను పక్కాగా తయారుచేయడంలో ప్రతి ఒక్కరూ ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఆర్డీవో ఏజీ చిన్నికృష్ణ తెలిపారు. స్థానిక గాంధీనగరం జీవీఎంసీ కల్యాణమండపంలో సోమవారం బీఎల్వోల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వివిధ ప్రాంతాల్లో నివసించే వ్యక్తుల పేర్లు, మరణించిన వ్యక్తులు, చిరునామా మార్పులు, చేర్పులు వంటివి ప్రతి ఇంటికి వెళ్లి, పరిశీలించి పక్కాగా రూపొందించాలన్నారు. ఆగస్టు 21లోపు ఓటరు జాబితాను సిద్ధం చేయాలన్నారు.

నాగులాపల్లిలో జగనన్న సురక్ష నేడు

మునగపాక : నాగులాపల్లిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సచివాలయం వద్ద నిర్వహించే కార్యక్రమానికి ఎమ్మెల్యే రమణమూర్తిరాజు హాజరవుతారన్నారు.

గాంధీనగర్ పరిధిలో..

యలమంచిలి : స్థానిక గాంధీనగర్ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం మధ్యాహ్నం 12.30 గంటలకు యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ వీరయ్య ఒక ప్రకటలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కన్నబాబురాజు హాజరవుతారని తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు.

బీజామృతంతో విత్తనశుద్ధిపై అవగాహన



విత్తన శుద్ధి చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

ఎస్.రాయవరం : ఖరీఫ్ నాట్లుకు సిద్ధమయ్యే రైతులు విధిగా విత్తన శుద్ధి చేపట్టాలని ప్రకృతి వ్యవసాయ పరిశీలకులు శ్యామల సూచించారు. పెట్టుగోళ్లపల్లి గ్రామంలో బీజామృతం విధానంలో విత్తన శుద్ధి చేసే విధానం వివరించారు. రైతులు, స్వయం సహాయం సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా బీజామృతం ఉపయోగించి విత్తనశుద్ధి చేశారు. ఇదే క్రమంలో రైతులు చేస్తే నాణ్యమైన విత్తనాలు లభిస్తాయన్నారు. నారు వేస్తే ఆశాజనకంగా మొక్కలు వస్తాయన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన



మాసాహెబుపేటలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న చిక్కాల రామారావు

పాయకరావుపేట : రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, విశాఖ ఉత్తర నియోజవర్గ ఎన్నికల పరిశీలకుడు, ఉత్తరాంధ్ర రైతు విభాగం ఇన్‌చార్జ్ చిక్కాల రామారావు అన్నారు. మాసాహెబుపేట గ్రామంలో నిర్వహించిన సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిక్కాల మాట్లాడుతూ ఇంకా పథకాలు అందని అర్హులు, ఇతర ధ్రువ పత్రాల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనంతరం పలువురికి వివిధ ధ్రువీకరణ పత్రాలను అందించారు. మాసాహెబుపేటలో ఇంటిగ్రేటెడ్ దరఖాస్తులు 165, ఆదాయ ధ్రువీకరణ కోసం 165 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి లచ్చన్న, సర్పంచ్ గెడ్డమూరి నీలవేణి, ఎంపీటీసీ కొంతం నరేష్, గోపాలపట్నం సర్పంచ్ పన్నీరు బాబ్జి, గెడ్డమూరి శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్ నూకరాజు, ఈవోఆర్‌డీ సత్యనారాయణ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి



మొక్కను అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

రాంబిల్లి: పర్యావరణ పరిరక్షణకు అందరూ తోడ్పడాలని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. వాడనర్సాపురంలో సోమవారం ఆయన స్వయం సహాయక సంఘాల మహిళలకు మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మొక్కలు నాటి వాటిని పెంచి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ పరిశీలకుడు రొంగలి జగన్నాథం, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ(తేజ), ఎంపీపీ శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కిషోర్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

పాయకరావుపేట : స్థానిక అంబేద్కర్ పార్కులో పాయకరావుపేట నియోజకవర్గం ఎంఆర్‌పీఎస్ అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఆర్‌పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాదిగ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెల రెండో వారం జరగబోయే చలో హైదరాబాద్ విశ్వరూపం మహాసభను విజయవంతం చేయడం కోసం మాదిగ ప్రజలు సిద్ధం కావాలన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదించి మాదిగ ఉపకులాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలులో న్యాయం చేయాలని కోరారు. తరతరాలుగా మాదిగ జాతికి జరుగుతున్న అన్యాయానికి న్యాయమైన ముగింపుని వ్వాలని కోరారు. పాయకరావుపేట సీనియర్ నాయకులు గంపల చిన్నరాజు ఆధ్వర్యంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ గొటివాడ సామ్రాట్ కుమార్ సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాదిగ హాజరయ్యారు. అనకాపల్లి జిల్లా యువసేన అధ్యక్షుడు ఎలక మల్లిబాబు మరో అతిథిగా జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చలికే గోవిందు, అచ్చియ్య, ఏడిద సురేష్, తమ్మలపల్లి కుమార్, మంజులూరి దుర్గాప్రసాద్, కండేల చంటి, తుమ్మలపల్లి సురేష్, బొడ్డపాటి సతీష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదికగా జగనన్న సురక్ష



దార్లపూడిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీటీసీ తదితరులు

ఎస్.రాయవరం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎంపీడీవో రామచంద్రమూర్తి అన్నారు. దార్లపూడి, వాకపాడు గ్రామాల్లో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. దార్లపూడి గ్రామంలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందించడంతో పాటు సమస్యల పరిష్కార వేదికగా జగనన్న సురక్ష ఉపయోగపడుతోందన్నారు. అనంతరం పలువురికి కుల, ఆదాయ ధ్రువ పత్రాలు అందజేశారు. వాకపాడు గ్రామంలో తహసీల్దార్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ భూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్, ఈవోపీఆర్డీ సత్యనారాయణ సర్పంచ్ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు దేవుడమ్మ, అప్పయ్యమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, బాబి, సతీష్ పాల్గొన్నారు.

వరి నారుమడిలో యాజమాన్య పద్ధతులు కీలకం



రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు

యలమంచిలి : వరి నారుమడి తయారీలో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం సేద్య విభాగ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రమణమూర్తి అన్నారు. సోమవారం ఆయన వ్యవసాయ తెగుళ్ల విభాగం శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్, యలమంచిలి కొక్కిరాపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎ.బి.ఎం. శిరీష , యలమంచిలి ఏడీఏ రవిప్రకాష్, అనకాపల్లి అగ్రికల్చర్ ఆఫీసర్ పి.విజేతతో కలసి రామారాయుడుపాలెం, తురంగలపాలెం, గొల్లకుంట, రాంబిల్లి మండలం నారాయణపురం, మామిడివాడ గ్రామాల్లో వరి నారుమడులను పరిశీలించారు. రైతులకు సూచనలిస్తూ వరి నారుమడుల్లో కలుపు నివారణకు 15 నుంచి 20 రోజుల తరువాత బిస్స్ పైరీ బ్యాక్ సోడియం మందును 0.5ఎంఎల్ 1 లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. అలాగే 15–20 రోజులకు 19–19–19 ఫోలియార్ స్ప్రే 3–5 గ్రా.లు 1 లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని, చెరకులో మ్యూరేట్ ఆఫ్ పొటాషియం 25 కిలోలు, యూరియా 25 కేజీలు 1 ఎకరాకు రైతులు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో దేవుడు గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు సంతోషి, స్వాతి, అరుణ పాల్గొన్నారు.

ఖరీఫ్ పనుల్లో రైతులు బిజీ



కట్టుబోలు సమీపంలో వరి విత్తనాలు వేస్తున్న రైతు

రాంబిల్లి : మండలంలో రైతులు ఖరీఫ్ పనుల్లో బిజీబిజీగా ఉన్నారు. వరి సాగు చేసే రైతులు నారుపోత పనుల్లో నిమగ్నమయ్యారు. మండలంలోని రజాల, దిమిలి, కట్టుబోలు, మామిడివాడ, నారాయణపురం తదితర గ్రామాల్లో రైతులు దుక్కి పనులు పూర్తి చేసి విత్తనాలు వేశారు. అడపాదడపా వర్షం పడుతుండడంతో వరి నారు బాగా నాటే అవకాశాలున్నాయని రైతులు పేర్కొన్నారు.